DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, అక్టోబర్ 11, 2025



## దక్షిణ అయోధ్యలో ఆధ్యాత్మిక శోభ

- 200 జంటలతో వైభవంగా నిత్య కళ్యాణం
- భద్రాద్రిలో ఒకే రోజు కన్నుల పండుగగా 221 కల్యాణాలు

7 లో

## వేగంగా భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులు

- మాడ వీధుల విస్తరణ, ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

4 లో






# ఫేక్ గాళ్లకు షాక్

"అక్క"ను కథనంపై వీరయ్య కన్నెర్ర

- తనపట్ల తప్పుడు ప్రచారం పై సీరియస్
- తన ప్రమేయం లేకుండా వార్త రావడంపై ఆగ్రహం
- తయారుచేసిన వార్తలతో తప్పుదారి పట్టిస్తున్నారు
- మీడియాతో నాకు సత్సంబంధాలున్నాయి
- వాటిని దెబ్బతీసే కుట్రలను సహించను
- విచారణ చేయాలంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

2 లో

ములుగు జిల్లా కాంగ్రెస్ టైగర్ భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ములుగు రాజకీయాల్లో తిరిగి కీలకంగా మారబోతున్నారంటూ వచ్చిన ఓ కథనం పట్ల కొందరు తమ అక్కసును వెళ్ళగక్కే ప్రయత్నంలో అభాసు పాలయ్యారు. డిడి 9 వార్తలో " మన వీరయ్య గారు మళ్లీ ములుగు వస్తున్నారు" అనే శీర్షిక న వచ్చిన ఒక కథనం ఎందుకో కొందరికి జెలసీనీ తెప్పించింది. పాపం వారికి ఆ కథనం గుండె లోతుల్లో బాగా గుచ్చుకున్నట్లుగా అర్ధ మవుతుంది. వీరయ్య త్యాగ ఫలాలను అనుభవిస్తున్న వారు ఆ కథనాన్ని తట్టుకోలేక పోయారు. అందులో భాగంగానే తమ అక్కసును వెళ్లగక్కే ప్రయత్నంలో భాగంగా ఒక ఫేక్ న్యూస్ ను క్రియేట్ చేశారు. ఆ ఫేక్ న్యూస్ వల్ల డిడి 9 వార్తలో వచ్చిన వీరయ్య గారి కథనం మరింత ప్రా చుర్యం పొందింది. పాఠకులు ఒకటికి రెండుసార్లు మళ్లీ చదువుకున్నారు. వీరయ్య డి డి 9 వార్త లో వచ్చిన వార్తను ఖండించినట్లుగా, ఆయన మీడియాను తీవ్రంగా దుర్భాషలాడినట్లుగా ఒక తయారుచేసిన కథనాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రచారంలోకి తెచ్చారు. దానివల్ల వారికి ఏం లాభం వచ్చిందో తెలియదు గానీ వీరయ్యకు మాత్రం బాగా కోపం వచ్చింది. తనకు సంబంధం లేకుండా తాను చెప్పినట్లుగా తయారుచేసిన కట్టు కథ కథనాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తూ దానిపై విచారణ చేపట్టాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం ఫేక్ గాళ్ళకు షాక్ ఇచ్చినట్లయింది.. పొదెం ములుగు తిరిగి వస్తున్నారని ఒక చిన్న కథనానికే షేక్ అయిన ప్రబుద్ధులు ఫేక్ న్యూస్ ద్వారా ఏదో సాధిద్దాం అనుకొని బొక్క బోర్లా పడ్డట్టుగా స్పష్టమవుతుంది.

\- డిడి 9 వార్త, మంగపేట



PODEM VEERAIAH
Ex. M.L.A
Chairman : Telangana Forest Development Corporation Ltd.
President : District Congress Committee. Bhadradri Kothagudem District, T.G

Telangana Forest Development Corporation Ltd.
( A Governement of Telangana State under taking
Botanical Garden, Gate No. 2, Masjid Banda Road,
Kotagudem Post Office, Kondapur, Hyderabad.
Rangareddy District. - 500 084
Mobile: 9346454325

Date 10/10/2025

To
The Superintendent of Police,
Mulugu District,
Telangana State.

Dear Sri. DR. SHABARISH Garu, IPS,

Subject: Complaint regarding publication and circulation of false news intended to damage public relations between the media and myself- immediate action-requested- regarding.

*****

I, wish to bring to your kind notice that a false and fabricated news article has been prepared by certain social media activists and circulated in social media platforms and other networks yesterday particularly in Mulugu district, allegedly claiming that I made certain statements to the press and media

I would like to clearly state that I have not spoken to any reporter or journalist yesterday regarding the said issues mentioned in that publication. The content appears to be completely baseless, malicious, and intended to create misunderstanding and spoil the cordial relationship that I have always maintained with media representatives

From the appearance of the post, it seems that the article was not published officially by any recognized newspaper — there is no mention of the publication name or desk. This clearly indicates that some miscreants have deliberately fabricated and circulated the fake article with an intent to mislead the public and to damage my image and relations with the press.

Hence, I kindly request you to trace the source and origin of the fabricated news, identify the individuals who have created and circulated it initially, and take strict legal action against those responsible for spreading such false propaganda.

This act not only damages personal reputation but also undermines the integrity of the press and the trust between public representatives and journalists.

Thanking you in anticipation of prompt action at the very earliest,

Yours Sincerely,
(PODEM VEERAIAH)
10/10/025

# H.No. 17-1-80/7, SRN Colony, Bhadrachalam, Bhadradri Kothagudem Dist.,T.G - 507 111.

Scanned with OKEN Scanner

- ఇసుక లారీల ఆగడాలు ప్రశ్నించినందుకు దాడి
- పోలీసుల ముందే రక్తం వచ్చేలా కొట్టాడు
- వివాదాల్లో మణుగూరు పోలీస్ స్టేషన్
- డీఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితుడు
- పోలీస్ శాఖ కి మచ్చ తెచ్చిన దాడి ఘటన
- ఇదేం దుర్మార్గమంటూ నిరసనలు

## సీఐ సాక్షిగానే చితకొట్టేశాడు

### పోలీస్ స్టేషన్లోనే ఇసుక బినామీ దౌర్జన్యం



రక్షణ ఇవ్వాల్సిన పోలీస్ స్టేషన్లో రౌడీలు రాజ్యమేలుతున్నారా..? ఇసుక మాఫియా దౌర్జన్యాలకు పోలీస్ స్టేషన్లు వేదికగా మారుతున్నాయా..? అనే ప్రశ్నలకు అవుననే సమాధానాలు విని పిస్తున్నాయి మణుగూరు పోలీసులే సాక్షులుగా ఆ స్టేషన్ లో జరిగిన ఓ సంఘటన ఆ శాఖ పనితీరుపై విమర్శలకు అవకాశం ఇచ్చింది. ఓ ఇసుక బినామీ స్టేషన్లోనే తన అనైతిక దందాను ప్రదర్శిస్తూ ఒక వ్యక్తిని రక్తం వచ్చేలా కొట్టిన సంఘటన సంచలనంగా మారింది. పోలీసుల సమక్షంలోనే ఇసుక బినామీ దౌర్జన్యకాండ సాగించినట్లుగా బాధితుడు చెబుతున్న సమాచారం మేరకు స్పష్టమవుతుంది. తనకు జరిగిన అన్యాయంపై న్యాయం చేయాలంటూ బాధితుడు డీఎస్పీకి ఫిర్యాదు చేసింది నేపథ్యంలో మణుగూరు పోలీస్ శాఖ మరో మారు ప్రతికూల వార్తల్లోకి ఎక్కింది.

8 లో

\- డిడి 9 వార్త, మణుగూరు

## కోర్టు స్టే పై సంబరాలా

- బిజెపి బి ఆర్ ఎస్ లు బీసీ ద్రోహులు
- బీసీ రిజర్వేషన్లపై అక్కసు
- ఓర్చుకోలేని తనంతో పిచ్చోళ్ళలా చేస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని

8 లో



మన వీరయ్య..
మళ్లీ ములుగొస్తున్నారు
పుట్టింటికి పొదెం రీఎంట్రీ

- నిజాయితీ తిరిగొస్తున్న వేళ.. వీరయ్య అభిమానుల ఆనంద హేళ
- "హస్త" రాజకీయాల్లో సరి కొత్త పరిణామాలు
- పొదెం పునరాగమనంపై ఎన్నెన్నో ఊహాగానాలు
- చర్చనీయాంశంగా ములుగు రాజకీయాలు
- కాంగ్రెస్ లో కొత్త సమీకరణాలు
- వీరయ్య వస్తేనే విలువైన రాజకీయాలు
- ఇవే జిల్లాలో అసలైన కార్యకర్తల అభిప్రాయాలు

ములుగు జిల్లాలో అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు పండుగ చేసుకునే వార్త ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హల్ చల్ చేస్తుంది. త్యాగాలకు తావులేని రాజకీయాల్లో అధిష్టానం ఆదేశాలకు శిరస్సు వంచిన ఓ కరుడుగట్టిన కాంగ్రెస్ వాది తిరిగి తన పుట్టింటి రాజకీయాల్లో కీలకంగా మారేందుకు తిరిగి వచ్చేస్తున్నారు. అటు పార్టీ పరంగా ఇటు ప్రజల గుండెల్లో సైతం అందరివాడేలా ఉండే ఆయన కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చిన మాట కోసం తన సొంత ఇంటిని వదిలి వెళ్లారు. మంచితనానికి కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఆయన్ను పక్క జిల్లా ప్రజల సైతం ఆదరించారు. పారదర్శకమైన రాజకీయవేత్తగా ప్రజా మన్ననలు పొం... ...కుండా కాంగ్రెస్ పార్టీ విధేయుడి గానే ఉంటూ వస్తున్నారు. ప్రతిపక్షంలో ఉ... ...ంటూ అధికార పార్టీ నుండి ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టు... ...అధికా రంలోకి వస్తే తనకు సముచితమైన స్థానం దక్కుతుందని ఆశాబావంతో నైతిక విలు... ...ఉన్న ఆయన ప్రస్తుతం ములుగు జిల్లా రాజకీయాల్లోకి... రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చి వేస్తాయ... జిల్లాలో ఆయన రీఎంట్రీ హాట్ టాపిక్ గా మారి... ఉందా.. ఆయనే పొదెం వీరయ్య...

- డిడి 9 వార్త, మంగ...



PODEM VEERAIAH
Ex. M.L.A
Chairman : Telangana Forest Development Corporation Ltd.
President : District Congress Committee. Bhadradri Kothagudem District, T.G

Telangana Forest Development Corporation Ltd.
( A Governement of Telangana State under taking
Botanical Garden, Gate No. 2, Masjid Banda Road,
Kotagudem Post Office, Kondapur, Hyderabad.
Rangareddy District. - 500 084
Mobile: 9346454325

Date 10/10/2025

To
The Superintendent of Police,
Mulugu District,
Telangana State.

Dear Sri. DR. SHABARISH Garu, IPS,

Subject: Complaint regarding publication and circulation of false news intended to damage public relations between the media and myself- immediate action-requested- regarding.

*****

I, wish to bring to your kind notice that a false and fabricated news article has been prepared by certain social media activists and circulated in social media platforms and other networks yesterday particularly in Mulugu district, allegedly claiming that I made certain statements to the press and media

I would like to clearly state that I have not spoken to any reporter or journalist yesterday regarding the said issues mentioned in that publication. The content appears to be completely baseless, malicious, and intended to create misunderstanding and spoil the cordial relationship that I have always maintained with media representatives

From the appearance of the post, it seems that the article was not published officially by any recognized newspaper — there is no mention of the publication name or ... 's have deliberately fabricated and ... the public and to damage my image

... e and origin of the fabricated news, ... rculated it initially, and take strict legal ... ch false propaganda.

... tation but also undermines the integrity ... entatives and journalists.

... n at the very earliest,

Yours Sincerely,
(PODEM VEERAIAH)
10/10/025

... adradri Kothagudem Dist.,T.G - 507 111.

Scanned with OKEN Scanner



# ఫేక్ గాళ్లకు షాక్

- "అక్క"సు కథనంపై వీరయ్య కన్నెర్ర
- తనపట్ల తప్పుడు ప్రచారం పై సీరియస్
- తన ప్రమేయం లేకుండా వార్త రావడంపై ఆగ్రహం
- తయారుచేసిన వార్తలతో తప్పుదారి పట్టిస్తున్నారు
- మీడియాతో నాకు సత్సంబంధాలున్నాయి
- వాటిని దెబ్బతీసే కుట్రలను సహించను
- విచారణ చేయాలంటూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**ములుగు జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పొదెం వీరయ్య చేసిన త్యాగాన్ని చెప్పడంలో తప్పేముంది..? పుట్టింటి లాంటి ములుగులో తనకున్న పట్టును సైతం పక్కన పెట్టి అధిష్ఠానం ఆదేశాల మేరకు తన సీటును సైతం త్యాగం చేశారని గుర్తు చేయడంలో నేరం ఏముంటుంది..? ఆయన త్యాగం కారణం గానే కొందరు అత్యుత్తమ స్థాయిలో ఉన్నారని అనుకోవడం వల్ల నష్టం ఏం జరుగు తుంది..? ఒకవేళ ఇవన్నీ కొందరికి నచ్చకపోయినా అక్కసు ప్రదర్శించాల్సిన అవసరం ఏముంది..? తమ సోషల్ మీడియా టీం ద్వారా ఫేక్ న్యూస్ ను క్రియేట్ చేసినంత మాత్రాన ఏం జరుగుతుంది..? వీరయ్య త్యాగాన్ని వివరిస్తూ వచ్చిన కథనంపై జలసీ పడుతున్న వారికి కొద్దిసేపు ఆనందాన్నిస్తోంది అంతే... కానీ వారి చర్యల కారణంగా వీరయ్య మళ్ళీ వస్తున్నారనే వార్త మరింత ప్రచారానికి నోచుకుంది... తన ప్రమేయం లేకుండా అల్లిన కట్టు కథలపై వీరయ్య కు కోపం వచ్చేలా చేసింది. అదంతా దుర్బుధితో చేసిన పన్నాగంలో భాగమే నంటూ సాక్షాత్తు వీరయ్య విలేకరులకు చెప్పించేలా చేసింది..**

**డిడి 9 వార్త మంగపేట :** రాజకీయాల్లో కుళ్ళుబోతుతనం కుతంత్రాలను ఇట్టే పసిగట్టేయొచ్చు.. ఏ స్థాయిలో ఉన్న నాయకులైనసరే తమ కన్నా వేరే నాయకులు గొప్ప అనే ప్రచారం జరిగితే అస్సలు జీర్ణించుకోలేరు. పైగా వారైతే, వారొస్తే రాజకీయాల్లో కొంత నిజాయితీగా ఉంటారని చెప్పుకొస్తే వీరు పడే జలసీ అంతా ఇంతా కాదు.. అస్సలు తట్టుకోలేరు అతలాకు తలం అయిపోతారు.. ఏం చేయాలో అర్థం కాదు.. ఈ క్రమంలోనే దొడ్డిదారిని ఎంచుకుంటారు.. అక్కడ కూడా జనాలకు దొరికిపోతారు. వారి తట్టుకో లేనితనాన్ని జనం కూడా గమనించి చర్చలు మొదలు పెట్టేస్తారు... అలాంటి సందర్భమే తాజాగా ములుగు జిల్లాలో చోటుచేసుకుంది.. ములుగు జిల్లాలో కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా పేరు ఉన్న పొదెం వీరయ్య




రాజకీయ పరిణామాలు సద్దుబాటులు నేపథ్యంలో కాంగ్రెస్ పెద్దల ఆదేశాల మేరకు తన సొంత ప్రాంతాన్ని వదిలి పక్క జిల్లాకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ములుగు జిల్లాలో బలమైన నేతగా ఉన్న ఆయన విపత్కర పరిస్థితులు ములుగు జిల్లా నుండి పంపివేయబడ్డారు. తనకు పట్టున్న ములుగు సీటును త్యాగం చేసేసారు. ఇదంతా జనమెరిగిన సత్యమే. అప్పట్లోనే వీరయ్య కు జరిగిన అన్యాయాన్ని ఆయన చేస్తే త్యాగాన్ని ప్రతి ఒక్కరూ చర్చించుకున్నారు అవునన్నా కాదన్నా వీరయ్య పదిలమైన తన సీటును వదులుకోవడం ఖచ్చితంగా త్యాగం కిందే లెక్క. అలాంటి వీరయ్య సుదీర్ఘకాలం తర్వాత కొన్నేళ్ళకు తన సొంత జిల్లా అయిన ములుగులో తన అభిమానులతో మమేకమవుతూ తిరుగుతున్న నేపథ్యంలో ఆయన తిరిగి ములుగు రాజకీయాల్లో కీలకంగా మారబోతున్నారంటూ ఒక ప్రచారం వెలుగులోకి వచ్చింది. వీరయ్య అభిమానులు సైతం ఆయన తిరిగి ములుగు రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరుకుంటున్నారు ఈ క్రమంలో ఆయన ములుగు వైపు చూస్తున్నారనే వార్త చర్చనీయాంశంగా మారడంతో దానికి సంబంధించి డి డి 9 వార్తలో గురువారం ఒక ప్రత్యేక కథనం వెలువడింది. మన వీరయ్య మళ్ళీ తిరిగి వస్తున్నారు అనే అర్థం వచ్చేలా ప్రచురితమైన ఆ కథనం పై అనేకమంది సానుకూలంగా స్పందిస్తే కొందరు మాత్రం ఎందుకు తమ "అక్క"సును ప్రదర్శించే ప్రయత్నాలు చేశారు. అసలు వీరయ్య ములుగు వస్తున్నారంటే అంతగా ఎందుకు భయపడుతున్నారో అర్థం కాలేదు కానీ డిడి 9 వార్తలో వచ్చిన వార్తను తిట్టిపోస్తూ అనైతికమైన పదజాలాన్ని వాడుతూ కట్టు కథతో కూడిన తయారు చేసిన వార్తను ప్రచారంలోకి తెచ్చారు. డిడి 9 వార్త లోగోను కాపీ



కొట్టి అదే తరహాలో డిడి 9 వార్తలు వచ్చిన వార్తను వీరయ్య ఖండించినట్లుగా అసత్య కథనాన్ని వెలుగులోకి తెస్తూ వీరయ్య మీడియాను తిట్టినట్లుగా అనైతిక పదజాలాన్ని అందులో వాడారు. ఆ ఫేక్ న్యూస్ ను ప్రచారం చేసే క్రమంలో కొంత పైశాసిక ఆనందాన్ని కూడా పొంది ఉండొచ్చు. కానీ ఆ ఫేక్ న్యూస్ కారణంగా వారు ఏమి సాధించారు తెలియదు గానీ వీరయ్య మాత్రం ఘాటుగానే స్పందించారు తనకు ఆ కట్టు కథకు ఎలాంటి సంబంధం లేదని తను ఎవరికి అలాంటి మాటలు చెప్పలేదని తనకు మీడియాకు మధ్య గౌరవప్రదమైన బంధం ఉందని దాన్ని పాడు చేసేందుకు కొందరు కుట్ర దారులు ప్రయత్నం చేస్తున్నారంటూ ఆయన ఒక ప్రకటన మీడియాకు తెలిసేలా చేశారు క్రమంలో ఫేక్ న్యూస్ అల్లిన వారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలంటూ ములుగు జిల్లా ఎస్పీ సైతం ఫిర్యాదు చేశారు. ఈ పరిణామంతో అట ఫేక్ న్యూస్ సృష్టించిన వారు ఇటు వీరయ్య కథనంపై కుళ్ళిపోయిన వారు సైతం కంగు తినాల్సి వచ్చింది. ఒక బలమైన నాయకుడు గురించి ఆయన రాజకీయ పయనంపైన విశ్లేషణాత్మక కథనం రాస్తే దానిపై జీర్ణించుకోలేక గందరగోళంలో గతితప్పే పనులు చేయడం ఎంతవరకు సమంజసమో ఫేక్ న్యూస్ లు ప్రోత్సహించిన పెద్దలే ఆలోచన చేయాలి.

## ఇదంతా కుట్రపూరితం

### దుర్బుద్ధితో చేస్తున్నారు
### విలేకరులకు వీరయ్య సందేశం

ప్రియమైన ములుగు జిల్లా మీడియా సోదరులకు నమస్కారం

నిన్న నా పేరుతో కొన్ని తప్పుడు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. నేను ఏ రిపోర్టర్ గానీ, విలేకరి గానీ ఈ విషయాలపై మాట్లాడలేదు అని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

ఇది కొంతమంది దురుద్దేశపూర్వకంగా తయారు చేసి, ప్రచారం చేసిన తప్పుడు వార్త అని స్పష్టంగా కనిపిస్తోంది. విలేకరులతో నా సత్సంబంధాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ పని చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశాను.

నా రాజకీయ ప్రస్థానంలో నాతోపాటు నడిచిన మీడియా సోదరులందరిపై నాకు అపారమైన గౌరవం ఉంది. ఇలాంటి తప్పుడు ప్రచారాలు మన మధ్య ఉన్న విశ్వాసం, బంధాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతీయలేవు.

**పొదెం వీరయ్య**
**చైర్మన్, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్**
**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం**



# హెల్త్‌కేర్ వర్కర్లకు తప్పనిసరి హెపటైటిస్‌బి వ్యాక్సిన్

- **భద్రాచలంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం; జిల్లా అదనపు వైద్యాధికారి డా. సైదులు వెల్లడి**

**భద్రాచలం, అక్టోబర్ 10 (డిడి9 వార్త)**



నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వైద్య ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే అధికారులు, సిబ్బంది, వర్కర్లందరూ తప్పనిసరిగా హెపటైటిస్‌బి వ్యాక్సిన్ తీసుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సైదులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాలు, డి.ఎం. హెచ్.ఓ. డాక్టర్ విజయలక్ష్మి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. శుక్రవారంనాడు ఏరియా ఆసుపత్రి భద్రాచలంలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్‌బి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సైదులు మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే సిబ్బంది తమ వృత్తిలో భాగంగా, తెలిసి తెలియకనే హెపటైటిస్‌బి బారిన పడే ఆస్కారం ఉంటుందన్నారు. ఆసుపత్రిలోని పనిముట్లు, సిరంజిలు, బెడ్లు, ఫ్లోర్, ఇతర కలుషిత వ్యర్థాలను తాకడం ద్వారా ఈ వ్యాధి సంక్రమించవచ్చని తెలిపారు. "ఒకవేళ ఈ వ్యాధి సోకితే, అది సిరోసిస్ (కాలేయం పని చేయకపోవడం), కాలేయ క్యాన్సర్‌కు దారి తీయవచ్చు. అందుకే, హెల్త్ కేర్ సిబ్బంది అందరికీ ముందస్తుగా హెపటైటిస్‌బి వాక్సినేషన్ అందిస్తున్నాం," అని డాక్టర్ సైదులు తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బంది ఈ వాక్సినేషన్ తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని మిగతా అన్ని ఆసుపత్రులలో పనిచేసే సిబ్బందికి కూడా ఈ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వాక్సినేషన్ మొత్తం మూడు డోసుల్లో ఉంటుందని, ప్రస్తుతం ఇచ్చేది జీరో డోస్ అని, మిగిలిన రెండు డోసులను కూడా నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయానికి అనుగుణంగా తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ప్రోగ్రామ్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ పుల్లారెడ్డి హెపటైటిస్‌బి వ్యాక్సిన్ తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు, సిబ్బందిలో ఉన్న అపోహలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ డి.ఎం. హెచ్.ఓ. డాక్టర్ చైతన్య, జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన పాలనకు సమాచార హక్కు చట్టమే కీలకంబార్

# అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం ప్రచురణార్థం

**భద్రాచలం అక్టోబర్ 10 (డిడి 9 వార్త)**



ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో సమాచార హక్కు (RTI) చట్టం కీలక పాత్ర పోషిస్తుందని రిటైర్డ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటా దేవదానం అన్నారు. మెరుగైన ప్రభుత్వ పాలన జరగాలంటే ఈ చట్టం ద్వారానే సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

శుక్రవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో సమాచార హక్కు వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యధిక గిరిజన జనాభా నివసిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో, ఐటీడీఏ పరిధిలోని అమాయకులైన గిరిజనులు సంక్షేమ పథకాల లబ్ధి కోసం అర్జీలు పెట్టుకుంటారని తెలిపారు. వారికి న్యాయం జరగని పక్షంలో ఆర్టీఐ చట్టం ద్వారా సమాచారం అడగడం వారి హక్కు అని స్పష్టం చేశారు. అందుకు సంబంధిత అధికారులు వారు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లో తప్పకుండా అందించి, ప్రతి గిరిజనుడికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో ఈ చట్టం దోహదపడుతుందని కోటా దేవదానం అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనులు సక్రమంగా జరుగుతున్నాయో లేదో ప్రజలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం ఐటీడీఏ కార్యాలయంలోని అన్ని విభాగాలలో సమాచార హక్కు చట్టం పనితీరు చాలా బాగుందని ఆయన అభినందించారు.

ఆర్టీఐ చట్టం ప్రజలను ప్రజాస్వామ్యంలో భాగం చేస్తోందని, అనేక అనుభవాల తర్వాత 2005లో ఈ చట్టం వచ్చిందని, అవినీతిని తగ్గించేందుకు ఇది ఉపయోగపడే చట్టమని వివరించారు. ఈ చట్టం కేవలం సమాచారం తెలుసుకోవడానికే కాక, పనులు, రికార్డులు, సంబందిత డాక్యుమెంట్లను తనిఖీ చేస్తూ, ప్రభుత్వ కార్యాలయాలలో జరుగుతున్న పనులను ప్రజలు పర్యవేక్షించే సాధికారతను కల్పించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి రాంబాబు, ఎస్.ఓ. ఉదయభాస్కర్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీఎంజీసీ సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీటీఆర్ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, ఎల్టీఆర్ డీటీ నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణతో పాటు ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం లో 42%బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్య వేదిక నిరసన

**భద్రాచలం అక్టోబర్ 10 డిడి 9 వార్త**




బీసీ రిజర్వేషన్ల అమలుపై తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపుమేరకు, భద్రాచలం బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కులాలకు చెందిన బీసీ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో ప్రకటించిన 42% బీసీ డిక్లరేషన్‌ను వెంటనే పటిష్టమైన బిల్లుగా రూపొందించి, అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో ఇతర పార్టీల చిత్తశుద్ధిపై వారు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత బీసీల కొరకు రిజర్వేషన్లను ఏ విధంగా తీసుకువచ్చారో గుర్తు చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం కూడా అదే విధంగా కట్టుబడి ఉండాలని కోరారు. ముఖ్యంగా, బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ పార్టీకి, బీజేపీ పార్టీకి చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. నిరసనకారులు తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు

# లంచం తీసుకుంటూ ఏసీబీ చిక్కిన పంచాయతీ కార్యదర్శి

- **ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరుకు 10 వేల లంచం డిమాండ్**

**కరీంనగర్ అక్టోబర్ 10 ( డిడి9 వార్త )**



కరీంనగర్ జిల్లా, గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు కోసం ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు అతన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే, మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఓ లబ్ధిదారుడికి సంబంధించిన ఇందిరమ్మ ఇంటి బిల్లు మంజూరు చేయాలంటే కార్యదర్శి అనిల్ 10,000 లంచం డిమాండ్ చేయడంతో , బాధితుడు ఈ విషయాన్ని ఏసీబీ అధికారులకు తెలియజేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో లబ్ధిదారుడి నుంచి కార్యదర్శి అనిల్ లంచం డబ్బులు స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ బృందం ఒక్కసారిగా దాడి చేసి అతన్ని అదుపులోకి తీసుకుంది. లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారిని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. అలాగే, అతనిపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కోసం పంచాయతీ కార్యాలయంలో మరియు ఇతర ప్రాంతాలలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.

# ఏసీబీ వలలో.. అవినీతి తిమింగలం..

- **లాలగూడ సెక్షన్ TGSPDCL సబ్ ఇంజనీర్ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న తెలంగాణ అనిశా అధికారులు.**

**హైదరాబాద్, డిడి 9 వార్త**



ఒక కాంట్రాక్ట్ పనికి సంబంధించిన దస్తావేజుల ప్రాసెసింగ్, 63 KVA ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకై అంచనా ప్రతిని సిద్ధం చేయడానికి లంచం తీసుకుంటూ తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (TGSPDCL) అధికారి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. సికింద్రాబాద్, పద్మారావు నగర్ సబ్ డివిజన్‌లోని లాలగూడ సెక్షన్‌కు చెందిన సబ్ ఇంజనీరు & ఇంచార్జి సహాయక ఇంజనీరు భూమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఓ కాంట్రాక్టుదారుడి నుంచి 15,000/ లంచం తీసుకుంటుండగా, అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ఒక కాంట్రాక్టరు చేపట్టిన విద్యుత్తు పనులకు సంబంధించిన స్థలంలో సింగిల్ ఫేజ్ మీటర్ల నుండి త్రీ ఫేజ్ మీటర్లకు ఆధునికీకరించడం కోసం సంబంధించిన దస్తావేజును ప్రాసెస్ చేయడంతో పాటుగా, 63 KVA ట్రాన్స్‌ఫార్మర్ను ఏర్పాటుకై అంచనా ప్రతిని సిద్ధం చేయడానికి ఈ లంచాన్ని డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

కాంట్రాక్టరు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన తెలంగాణ అనిశా అధికారులు వలపన్ని అధికారిని పట్టుకున్నారు. సుధాకర్ రెడ్డిపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలు ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తక్షణమే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

# హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ 'బీసీ' ద్వంద్వ వైఖరి బట్టబయలు

## బిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్

**భద్రాచలం, అక్టోబర్ 10 ( డిడి 9 వార్త )**

బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తాజాగా వెలువరించిన తీర్పుతో కాంగ్రెస్ పార్టీ యొక్క అసలు గుట్టు బయటపడిందని, ఆ పార్టీ ద్వంద్వ వైఖరి మరోసారి బహిర్గతమైందని భద్రాచలం మండలం బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సరైన చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా బీసీలను మోసం చేస్తూ నాటకాలు ఆడిందని ఆయన ఆరోపించారు.

**కోర్టు ద్వారానే స్టే తెచ్చుకుంది**

"తమకు అనుకూలమైన వ్యక్తుల ద్వారా కోర్టులో కేసులు వేయించి, నిన్న కావాలనే హైకోర్టులో విచారణను ఇవాళ్టికి వాయిదా వేయించి... ఇవాళ కోర్టు నుండి స్టే తెచ్చుకుంది అనేది స్పష్టమైంది," అని సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీకి బీసీ వర్గాల పట్ల ఎలాంటి నిజమైన నిబద్ధత లేదని, కేవలం రాజకీయ లాభాల కోసమే వ్యవహరిస్తోందన్నది మరోసారి రుజువైందని ఆయన అన్నారు.

**కామారెడ్డి డిక్లరేషన్ మోసం**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీ సామాజిక వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వారికి నిజమైన న్యాయం చేయడంలో విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. ఈరోజు హైకోర్టు తీర్పుతో వారి అసలు ఉద్దేశం బట్టబయలైందని సునీల్ కుమార్ స్పష్టం చేశారు.



అసెంబ్లీలో బీఆర్ఎస్ శాసనసభ్యులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుకు మద్దతు తెలిపారని, అయితే ఈ విషయంలో మంత్రులు మాత్రం ఒకసారి రాజ్యాంగబద్ధంగా అని, మరొకసారి పార్టీ పరంగా అని, ఇంకోసారి జీవో ద్వారా అని రకరకాలుగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు.అలాగే

బీసీల హక్కులు, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందని ఆకోజు సునీల్ కుమార్ ప్రకటించారు. ఈ అంశంలో బీసీ వర్గాల న్యాయమైన హక్కులను కాపాడేందుకు తమ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు.



# ఆర్థిక సాయం అందజేత

**మంగపేట,అక్టోబర్ 10(డిడి9వార్త)**

రిపోర్టర్: ఈసంపల్లి సురేందర్.

మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామ పంచాయతీ లక్ష్మీ నరసాపూర్ లో నిరుపేద కుటుంబానికి చెందిన కుర్సం వెంకన్న మృతి చెందగా రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి దశదిన కర్మలకు 5000/ఆర్థిక అందజేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# భద్రాచల శ్రీ కోదండ రామస్వామివారికి మరో స్వరహారం "భద్రగిరి శతకానికి " స్వర రూప సంకల్పం

**భద్రాచలం అక్టోబర్ 10 డిడి 9 వార్త**

తొలి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యానారాయణగారుభద్రాద్రి శ్రీ కోదండ రామస్వామి వారిపై రచించిన భద్రగిరి శతకానికి స్వర రూపమిచ్చి సిడిని విడుదల చేయాలని శ్రీ గరికపాటి రామమూర్తిగారు సంకల్పించారు.

తొలి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు 1958వ సంవత్సరం నుండి 1961సంవత్సర మధ్యకాలంలో 10 దేవాలయాలపై శతకాలు రచించారు. 1962లో అన్ని శతకాలు కలిపి "విశ్వనాథ మధ్యాక్కరలు"గా ప్రచురించారు. 1963లో దీనికి కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డు నిచ్చారు.

దీనిని సామాన్య భక్తుల నుండి పండితవరేణ్యుల వరకు శ్రవణ ప్రియంగా వినిపించాలని అలాగే దేవాలయంలోవీటిని ప్రతినిత్యం నివేదించేలా చూడాలని సంకల్పం బూని తన్మయంగా ప్రయత్నాలు చేస్తూ మొదటగానకరకలు శతకం, తర్వాత వేములవాడ రాజరాజేశ్వరి శతకమును పూర్తి చేసి, ఇప్పుడు భద్రగిరి శతకమును చేయబూని, శ్రీ గరికపాటి రామమూర్తి గారి సహకారం మరియు శ్రీ మద్దూరి చంద్రశేఖర్ గారి సమర్పణలో ఈ రోజుభద్రగిరి స్వామివారిని దర్శించుకుని స్వామివా ఆశీస్సులు, అనుగ్రహం పొందారు.

# వేగంగా భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులు



- మాడ వీధుల విస్తరణ, ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం

**హైదరాబాద్, అక్టోబర్ 10 (శుక్రవారం):**

దక్షిణ అయోధ్యగా భక్తుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం త్వరలోనే నూతన శోభను సంతరించుకోనుంది. ఆలయ అభివృద్ధి, పునరుద్ధరణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సచివాలయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో మంత్రి తుమ్మల ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిపై దిశానిర్దేశం చేశారు.

**మాడ వీధులు, ప్రాకార నిర్మాణాలకు తక్షణ చర్యలు**

భద్రాద్రి ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయిందని మంత్రి తుమ్మల తెలిపారు. ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆగమశాస్త్ర ప్రమాణాలకు అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను తుది రూపం ఇచ్చి, ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు. ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రాద్రి ఆలయాన్ని దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**భక్తుల సౌకర్యాలకు ప్రథమ ప్రాధాన్యం**

భక్తులకు వసతి, రవాణా, పార్కింగ్, నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగేలా అధికారులు నిరంతరంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. పునరుద్ధరణ పూర్తయిన తర్వాత భద్రాద్రిలో విశాలమైన యజ్ఞశాల,

రామకోట మాడ వీధులు, ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు మంత్రి వివరించారు.రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం తీసుకురావడమే లక్ష్యంగా ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

**ఖమ్మంలో టీటీడీ వెంకటేశ్వర స్వామి ఆలయం**

రాష్ట్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ విషయంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం కోసం అనువైన మూడు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టీటీడీ అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. సోమవారం టీటీడీ అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని వెల్లడించారు. ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి, పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన, డిమాండ్

- **భద్రాచలం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం**

**భద్రాచలం, అక్టోబర్ 10 డిడి 9 వార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సంయుక్తంగా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. టీఏపీఆర్‌పీఏ (TAPRPA) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ, భద్రాచలం డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.




కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమస్యలతో కూడిన రెండు వేర్వేరు మెమొరాండంలను సబ్ కలెక్టర్ శ్రీమృణాల్ శ్రేష్టకు అందజేశారు. ఈ మెమొరాండంలను భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మ గారికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) గారికి పంపవలసిందిగా వారు సబ్ కలెక్టర్‌ను కోరారు.

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (TAPRPA) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జిల్లా, డివిజన్ కేంద్రాలలో ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

అనంతరం జరిగిన నిరసన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం జిల్లా నాయకులు విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, పోస్టల్ డిపార్ట్‌మెంట్ నాయకులు నిర్మలానందం, నాయుడు రామారావు, ఐటీసీ నాయకులు అజయ్, ఆర్టీసీ నుంచి మురళీకృష్ణ, జీసీసీ నుంచి పి.కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నాయకులు సుబ్బయ్య చౌదరి, పంపన సత్యనారాయణ, ఎస్. రాజబాబు, జి. మురళీకృష్ణ, నాళం సత్యనారాయణ, ఏఎస్ఐ బి. నరసింహారావు, వి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ ద్వారా మహిళలకు భద్రతా




**మంగపేట, అక్టోబర్ 10(డిడి9వార్త)**

రిపోర్టర్: ఈసంపల్లి సురేందర్.

మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలో ఆదర్శ రెసిడెన్సియల్ స్కూల్ నందు మహిళల భద్రత, కొరకు షీటీమ్ తెలంగాణ పోలీస్ వారు తీసుకుంటున్న చర్యలను గూర్చి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సమ్మలాల్ (షీ టీమ్ఇన్ చార్జ్) మరియు సబ్యులు బి.స్వాతి, కె.బాలక్రిష్ణ, యండి. మిరాజ్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ వల్లూరిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు, ముఖ్యంగా యువతులు తమ బద్రతకోసం ఎవరిని సహాయం కోరవచ్చో తెలియచేసారు. 181 నం ద్వారా సహాయం కోరవచ్చని, అదే క్రమంలో ఒంటరిగా ప్రయాణం చేసెటప్పుడు టిసేఫ్ యాప్ ఎలా ఉపయోగించాలో చాలా వివరంగా తెలియచేసారు. విలువలతో కూడిన జీవతం గడపటం ద్వారా కుటుంబము ,ద్వారా సమాజము సంతోషంగా ఉంటుందని. తెలియచేసారు. అదేక్రమంలో ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎలాజరుగుతున్నాయో వాటినుండి ఎలా బయటపడాలో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరబాదితులు 1930నంబర్ కి వెంటనే ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలియజేశారు .

# స్ఫూర్తి దాత - వనవాసీకి చేయూత

- **సేవాగుణం చాటుకున్న ఇర్ప వసంత్**
- **వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహరావు**

**చర్ల, అక్టోబర్ 10 ( డిడి 9 వార్త )**

జాతీయ గిరిజన సేవా సంస్థకు తనవంతు సహకారమందించి విద్యార్థుల ఉన్నతిలో బాగస్వాములయిన జిపిపల్లి గ్రామానికి చెందిన గిరిజన రైతు ఇర్ప వసంత్ తనలోని సేవాభావం చాటుకున్నారని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. చర్లలోని వనవాసీ వసతి గృహంలోని ఇన్వర్టర్ బ్యాటరీ మరమ్మత్తుకు గురికావడంతో ఇర్ప వసంత్ పదమూడు వేలతో నూతన ఎమరాన్ ఇన్వర్టర్ బ్యాటరీను వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థి నిలయంలో జరిగిన కార్యక్రమంలో బివిఎస్ఎల్ఎన్ మాట్లాడారు. ఆదివాసీ రైతు తమ తోటి ఆదివాసీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వితరణ అందచేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇటువంటి ప్రోత్సాహకాలను మరిన్ని అందించి విద్యార్థుల జీవితంలో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి సేవాభావం కలిగి ఉన్న వారని స్ఫూర్తిగా తీసుకుని పేద విద్యార్థుల చదువులకు వెన్నుదన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థి నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు మాట్లాడుతూ వసంత్ అందించిన సహకారానికి తోటి ఆదివాసీగా గర్విస్తున్నానని పేర్కొన్నారు. విద్య ఉంటే భవిష్యత్ ఉంటుందని, తాము కష్టపడి చదవడం వలనే నేడు ఉన్నత స్థితికి చేరుకున్నామని వెల్లడించారు. తమ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి విద్యార్థి భవిష్యత్ కొరకు తల్లిదండ్రులు తమ రక్తాన్ని దారపోసి సంపాదించి చదివిస్తున్న విషయం గమనించాలని, వారి శ్రమను వృదా చేయకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమరం భీం విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటి సభ్యులు శివరాజు కిషోర్, లవన్ కుమార్ రెడ్డి, బుర్రా సత్యనారాయణ మూర్తి, యాదాల సందీప్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్న కుమారి పాల్గొన్నారు.






# బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణ బందు

**మంగపేట,అక్టోబర్ 10(డిడి9వార్త)**

ములుగు జిల్లా మంగపేట మండలంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలనీ మంగపేట మండల కేంద్రం లో బందుకు పిలుపునిచ్చిన బీసీ రాష్ట్ర నాయకులు ఆర్ కృష్ణయ్య పులుపు మేరకు మంగపేట మండల కేంద్రం లో సంపూర్ణ బందు చేయడం జరిగింది కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 42 % రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ కుల సంఘాల నాయకులు మంగపేట మండలం లోని షాపులు బందే చేపించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాస్ చారి, బీసీ సంఘం మండల ఇంచార్జి, దంతానపెల్లి నరేందర్, పెరక సంఘం అధ్యక్షులు, కోడెల నరేష్, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కళల రాంబాబు, ఓడబలిజ జిల్లా అధికార ప్రతినిధి, ఎర్రవుల రమేష్,అంబెడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు, గుగ్గిళ్ళ సురేష్,గగ్గురి మహేష్ ఓడబలిజ సంఘం నాయకులు , దాగం శ్యామ్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాలుగోన్నారు.

# పిడుగుపాటుకు పశువుల కాపరి మృతి

- **విషాదం లో కుటుంబం**

**వెంకటాపురం నూగురు అక్టోబర్ 10 డిడి 9 వార్త**

వెంకటాపురం మండలం, కొండాపురం గ్రామానికి చెందిన ముర్రం సమ్మయ్య (46) అనే పశువుల కాపరి పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. ఈ దుర్ఘటనతో కొండాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురువారం మధ్యాహ్నం సమ్మయ్య తన పశువులను గ్రామ పరిసరాల్లో మేపుతుండగా ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అదే సమయంలో సమ్మయ్యపై పిడుగు పడడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. శరీరమంతా బొబ్బలు రావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే ఆయనను చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ, సమ్మయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం భద్రాచలంలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం వేకువజామున ఆయన తుది శ్వాస విడిచారు. ఈ ఘటనపై వెంకటాపురం ఎస్ఐ కే. తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పశువుల కాపరి మృతితో కొండాపురం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతి చెందిన పశువుల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# సారపక మూల మలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- **ఎదురెదురుగా ఢీకొన్న రెండు ఆర్టీసీ బస్సులు**
- **బస్సు డ్రైవర్ల అతివేగమే ప్రమాదానికి కారణం.**
- **ప్రాణాపాయం నుండి బయటపడ్డ ప్రయాణికులు.**

**సారపక, అక్టోబర్ 10 ( డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపక మూల మలుపు వద్ద శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రభుత్వ ఆర్టీసీ బస్సులు బలంగా ఢీకొనడంతో దాదాపు 37 మంది ప్రయాణికులు గాయపడ్డారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ ప్రమాదం బస్ డ్రైవర్ల అతివేగం కారణంగానే జరిగిందని స్థానికులు పేర్కొన్నారు. మలుపు వద్ద అదుపు తప్పి బస్సులు ఒకదానికొకటి ఢీకొనడంతో ప్రయాణికులలో పలువురికి చిన్నపాటి గాయాలు కాగా, కొందరికి తల, చేతులు, కాళ్లకు గాయాలైనట్లు తెలుస్తోంది.

**--- తక్షణ సహాయక చర్యలు**

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అటుగా వెళ్తున్న వాహనదారులు మానవత్వంతో స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన ప్రయాణికులందరినీ వెంటనే 108 అంబులెన్స్‌ల ద్వారా మెరుగైన చికిత్స నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం నుంచి ప్రయాణికులంతా బయటపడ్డారు.

**క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి నిలకడ ఉంది**

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ, ప్రమాదంలో గాయపడిన 37 మందిని



108 లో ఆసుపత్రికి తీసుకురాగానే, వారికి తక్షణమే అవసరమైన రక్త పరీక్షలు, ఎక్స్‌రేలు చేయించామని తెలిపారు. గాయపడిన వారందరికీ తక్షణమే వైద్య సహాయం అందించామని తెలిపారు.

"క్షతగాత్రులలో కొంత మందికి తలకు, మరికొందరికి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అయితే, అందరి



ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ ప్రమాదం కారణంగా కొద్దిసేపు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలను విచారణ తర్వాత తెలియజేస్తామని పోలీసులు తెలిపారు.

# విద్యుత్ శాఖ ఏడిఈ అందించిన చేయి

- **పేద విద్యార్థినికి పది వేల ఆర్థిక సాయం అందించిన ఏడిఈ ప్రభాకర్ రావు**

**చర్ల, అక్టోబర్ 10 (డిడి 9 వార్త )**

చర్ల మండలం లోని విద్యుత్ శాఖ కార్యాలయం లో ఈరోజు ఎంబిబిఎస్ (MBBS) చివరి సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని గోరింట్ల ధన్యశ్రీ కి చర్ల విద్యుత్ శాఖ ఏడిఈ ప్రభాకర్ రావు పది వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ లక్ష్యం అనేది ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు అని అన్నారు. అది ఎంత కష్టమైనా ఇష్టపడి చేస్తే విజయం తథ్యం అని పేద కుటుంబం నుంచి వచ్చి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి కష్టపడితే ఫలితం తప్పకుండా వస్తుందని, తప్పక విజయం వరిస్తుందని దానికి ఉదాహరణ ధన్య శ్రీ అని చెప్పారు.తమ కుమార్తె ను ఉన్నత స్థానంలో నిలపడానికి ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చిన తన తల్లిదండ్రులు గోరంట్ల వెంకటేశ్వరరావుపద్మ లను ప్రభాకర్ రావు అభినందించారు. ఈ ఆర్థిక సాయం చేసిన ప్రభాకర్ రావు కు విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు ,రాజా , ఏఎల్ఎం లు వెంకటేష్, విక్రమ్,విజయ్, సందీప్ , శ్రీను పాల్గొన్నారు.






# 'దక్షిణ అయోధ్య'లో ఆధ్యాత్మిక శోభ

- **200 జంటలతో వైభవంగా నిత్య కళ్యాణం**
- **భద్రాద్రిలో ఒకే రోజు కన్నుల పండుగగా 221 కల్యాణాలు.**

**భద్రాచలం, అక్టోబరు 10 డిడి 9 వార్త**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానం శుక్రవారం నాటి నిత్య కళ్యాణ మహోత్స వంతో ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయిం ది. ముఖ్యంగా, తమిళనాడుకు చెందిన 'కించతి కారం ధర్మ సంస్థానం ట్రస్ట్' సభ్యులు ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్య కళ్యాణంలో పాల్గొనే ఈ ట్రస్ట్ సభ్యులు, ఈసారి ఏకంగా సుమారు 35 బస్సుల్లో భద్రాచలం చేరుకున్నారు. చిత్రకూట మండపంలో జరిగిన ఈ నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకలో 200కు పైగా జంటలు పాల్గొని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆశీస్సులు అందు కున్నారు. ట్రస్ట్ సభ్యుల భాగస్వామ్యం వల్లే ఈ రోజు భద్రాద్రి రామాలయంలో ఒకే రోజు అత్యధికంగా 221 నిత్య కల్యా ణాలు జరగడం విశేషం. తమిళనాడు భక్తులు తమ సంప్రదాయ ఆచారాలతో కల్యాణంలో పాల్గొని, భద్రాద్రి రాముడిపై తమకు గల అపారమైన భక్తిని ప్రదర్శిం చారు. ఒకే రోజు ఇంత అధిక సంఖ్యలో భక్తులు తమ ఇష్టదైవాల కల్యాణంలో పాల్గొనడం భద్రాద్రి చరిత్రలో ఓ ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కల గకుండా దేవస్థానం అధికారులు పటి ష్టమైన ఏర్పాట్లు చేశారు. తమిళనాడు భక్తుల భక్తి పారవశ్యంతో భద్రాచలం రామాలయం ఆధ్యాత్మిక శోభతో వెలిగి పోయింది.




# పాత ఫోన్ల సేకరణ ముసుగులో సైబర్ నేరాలు

- **ఒకరు అరెస్ట్, 150 మొబైల్స్ స్వాధీనం**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 9 (డిడి9 వార్త క్రైమ్)**

పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తాం' అంటూ అమాయకులను మోసగించి, వారి నుంచి సేకరించిన మొబైల్ ఫోన్లను సైబర్ నేరాలకు విని యోగిస్తున్న ముఠా గుట్టును దుమ్ముగూ డెం పోలీసులు రట్టు చేశారు. ఊరూరా తిరుగుతూ పాత ఫోన్లు సేకరించే నలుగురు వ్యక్తుల్లో ఒకరిని అదుపులోకి తీసుకుని, అతడి నుంచి 150 పాత మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే... దుమ్ముగూడెం మండలంలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు ఈ నెల 8వ తేదీన సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా, నాలుగు బైక్‌లపై నలుగురు వ్యక్తులు దగ్గరగా వచ్చారు. పోలీసులను చూడగానే తత్తరపాటుతో వారు వెనుది రిగి లక్ష్మీనగరం వైపు వేగంగా వెళ్లారు. అనుమానం వచ్చిన పోలీసులు వెంటనే వారిని వెంబడించారు. ఈ క్రమంలో నలు గురిలో ఒకడైన బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్‌ను నల్లబెల్లి శివారులో పట్టు కుని విచారించారు.

అక్తర్ ఆలీఖాన్ 'పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తాం' అంటూ ఊరూరా తిరుగుతూ పాత, పాడైన మొబైల్స్ సేకరించి, వాటికి బదులుగా ప్లాస్టిక్ సామాన్లు ఇస్తున్నట్టు విచారణలో వెల్లడైంది. ఈ సేకరించిన మొబైల్స్‌ను అతడు బీహార్‌కు తీసుకెళ్లి, అక్కడి తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు అప్పగిస్తున్నట్టు తెలిసింది.

ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల నుంచి ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వే ర్ సేకరించి, వాటిని మరమ్మతులు చేసి సైబర్ నేరాలకు వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

ఈ నేరాల ద్వారా వచ్చిన డబ్బులో నుంచి మొబైల్స్ సేకరించిన అక్తర్ ఆలీ ఖాన్‌కు కమీషన్ ఇస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్తర్ ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనపర్చుకున్నారు.

ఈ వివరాలను దుమ్ముగూడెం పోలీసులు గురువారం విలేకరులకు వెల్లడించారు. పాత మొబైల్ ఫోన్లు కొం టామనిగానీ, వాటికి ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామనిగానీ ఎవరైనా మీ గ్రామం లోని ఇండ్ల ముందుకు వస్తే వారికి మీ ఫోన్లను ఇవ్వకూడదని పోలీసులు ప్రజలను హెచ్చ రించారు. ఈ ముఠాలోని మిగతా సభ్యుల కోసం గాలిస్తున్నామని తెలిపారు.

# నడికుడి గ్రామంలో విషాదం



- **ఇందిరమ్మ ఇంటి పిల్లర్ గోతిలో పడి 18 నెలల చిన్నారి మృతి!**

**దుమ్ముగూడెం అక్టోబర్ 10 (డిడి9 వార్త)**

దుమ్ముగూడెం మండలం, నడికుడి గ్రామంలో విషాదకర సంఘటన చోటుచే సుకుంది. ఇంటి పక్కనే జరుగుతున్న ఇం దిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం తీసిన ఇంది రమ్మ ఇల్లు కోసం తీసిన పిల్లర్ గోతిలో పడి తుష్టి అక్షయ్ కుమార్ 18 నెలలు పసిబా లుడు మరణించిన ఘటన కుటుంబంలో తీవ్ర విషాదానికి గురిచేసింది. వివరా ల్లోకి వెళితే .... ఈ గ్రామానికి చెందిన దృష్టి సురేష్ - అమ్మోజి దంపతుల ఏకైక కుమారుడు అక్షయ్ కుమార్. రాత్రి పడిన వర్షానికి పిల్లర్ కోసం తీసిన సుమారు 5 అడుగుల గోతిలో వర్షపు నీరు చేరింది. అదే క్రమంలో ఆడుకోవడానికి వెళ్లిన అక్షయ్ కుమార్ ప్రమాదవశాత్తు ఆ గోతిలో పడిపోయాడు. నీటిలో మునిగిపో వడం వల్ల బాలుడు అపస్మారక స్థితికి చే రుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత బాలుడి తల్లి అతడి జాడను గుర్తించి గోతిలో తేలియాడుతూ కనిపించిన చిన్నారిని వెంటనే బయటకు తీశారు. అనంతరం హుటాహుటిన సమీపంలోని నరసాపు రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వచ్చారు. అక్కడి వైద్యులు డాక్టర్ సుభాష్ మరియు సిబ్బంది ఎంతగానో శ్రమిం చినప్పటికీ ఫలితం దక్కలేదు. అప్పటికే బాలుడు మరణించి ఉంటాడని వైద్యులు ధృవీకరించారు. పసి వయసులో జరిగిన ఈ విషాదకర ఘటన మండలంలోని పలువురిని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చిన్నారి మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# విద్యార్థులకు 'నన్నపనేని మోహన్‌బిగ్ హెల్ప్' చేయూత

- **250 మందికి షూ, టై, బెల్ట్ పంపిణీ**

**భద్రాచలం, అక్టోబర్ 10 డిడి9 వార్త**




భద్రాచలంలోని నన్నపనేని మోహన్ హై స్కూల్‌లో సుమారు 250 మంది పేద విద్యా ర్థినీ, విద్యార్థులకు అవసరమైన సామగ్రిని నన్నపనేని మోహన్ మరియు బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యం లో పంపిణీ చేశారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్స హించేందుకు గాను, వారికి షూలు, టైలు, బెల్టులు మరియు బ్యాడ్జిలను ఉచితంగా అం దజేశారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై తన చేతుల మీదుగా విద్యార్థులకు ఈ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, విద్యార్థులు దాతల సహాయా న్ని అందిపుచ్చుకుని క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులకు చేయూతనిచ్చిన నన్నపనేని మోహన్ మరియు బిగ్ హెల్ప్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు. దాతల సహకారం నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కన్వీన ర్ శ్రీనివాసరాజు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. దాతల సహకారానికి విద్యార్థులు మరియు వారి తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఐ సాక్షిగానే చితకొట్టేశాడు





అయ్యా..!

**తేది : 10.10.2025**
**మణుగూరు**

**శ్రీయుత గౌరవనీయులైన మణుగూరు డీ.ఎస్.పీ వారికి**
**నమస్కరించి తెలియజేస్తూ వ్రాయు విన్నపము ఏమనగా..!**

**విషయం :** మణుగూరు పోలీస్ స్టేషన్ సీ.ఐ నాగబాబు గారి సమక్షంలో అన్యాయంగా నాపై గంట రమేష్ ఇసుక కాంట్రాక్టర్ నా మొహంపై పిడిగుద్దులు గుద్ది నన్ను రక్త స్రావం వచ్చే విధంగా గాయ పరిచినందుకు గాను తమరికి ఫిర్యాదు చేయుట గురించి.

అయ్యా..!

నేను అనగా మునిగెల నాగేశ్వరరావు, తండ్రి : సీతయ్య, వయస్సు : 42 సం॥లు, వృత్తి : ప్రభుత్వ ఉద్యోగి, నివాసం : కమలాపురం గ్రామం, మణుగూరు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. గత 45 సంవత్సరాలకు పైగా కమలాపురం గ్రామం, మణుగూరు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు నివాసం ఉంటున్నాము. నా స్వస్థలం కమలాపురం అయినప్పటికి నా కుటుంబ సభ్యుల అవసరాల రిత్యా నేను ప్రస్తుతం సమితిసింగారం ఏరియా నందు నివాసం ఉంటున్నాను. మా వ్యవసాయ భూములు కమలాపురం ఏరియా నందునే ఉండడం వలన వాటి బాగోగుల కోసం నిత్యం నేను కమలాపురం రాకపోకలు సాగిస్తూ జీవనం సాగిస్తున్నాను. అందులో బాగంగా 08.10.2025వ తారీఖున అనగా బుధవారం సాయంత్రం సుమారు 6:30 నిమిషాల సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం కమలాపురం గ్రామం వైపు నా ద్విచక్ర వాహనం పై బయలుదేరాను. కమలాపురం గ్రామ శివారుకు నేను చేరుకునే క్రమంలో అతివేగంతో ఇసుక లారీలు నాపైకి రావటం నేను గమనించి ప్రక్కకు తప్పుకున్నాను. ఇసుక లారీలు వచ్చిన వేగంలో కనుక నేను ఆ సమయంలో తప్పుకోకపోతే నా ప్రాణాలు కోల్పోయేవాడిని. ఇసుక లారీలు వస్తున్న అతి వేగాన్ని నియంత్రించాలని నాకు జరిగిన ప్రాణ భయాన్ని వివరిస్తూ ఇసుక ర్యాంపు బినామీగా ఉన్న గంట రమేష్ నెంబరు 9391339549కు అదే సమయం సుమారు సాయంత్రం గం॥ 6:36 నిమిషాలకు నా సెల్‌ఫోన్ నెంబర్ ద్వారా కాల్ చేయగా అతను కాల్‌లిఫ్ట్ చేయలేదు. లారీ వాళ్లని నేను గట్టిగా అరిచి నేను అక్కడి నుంచి వెళ్లిపోతుండగా గంట రమేష్ 9391335949 నుండి నాకు సాయంత్రం గం॥ 6:38 నిమిషాలకు కాల్ చేయడం జరిగింది. లారీల అతివేగం వలన నాకు జరగబోయే ప్రాణ నష్టాన్ని తనకి వివరిస్తూ ఇసుక ర్యాంపు నడిపే విధానం ఇదేనా.? ... రాజాకొడుకు అయిన ఈ విధంగా ఇసుక ర్యాంపు నడుపుతారా.? లారీల వేగం నియంత్రణ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ మనుషుల ప్రాణాలను తీస్తారా.? అని కోపంగా అతనితో మాట్లాడాను. దానికిసమాధానంగా ఆయన నన్ను ఇష్టానుసారమైన పదజాలంతో దూషిస్తూ నేనేంటో నీకు చూపిస్తాను అని అతని కాల్ కట్ చేయడం జరిగింది. అనంతరం నేను కమలాపురం గ్రామంలోకి వెళ్లి నా పొలం పనులను పర్యవేక్షిస్తుండగా అదే సమయంలో సుమారు 6:51 నిమిషాలకు 8712682089 నెంబర్ నుండి నా మొబైల్ నెంబర్‌కి కాల్ రావడం జరిగింది. హాలో ఎవరు అని నేను అడగగా నేను మణుగూరు సీ.ఐ నాగబాబును మాట్లాడుతున్నాను. మీరు మణుగూరు పోలీస్ స్టేషన్‌కు రాగలరని తెలిపారు. నేను పూర్తి వివరాలు సీ.ఐ గారిని అడిగే సమయంలో కాల్ కట్ చేయడం జరిగింది. నేను నా వ్యవసాయ పనులను ప్రక్కన పెట్టి తక్షణమే మణుగూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాను. రిసెప్షన్ కౌంటర్ దగ్గరకు వెళ్లి సీ.ఐ గారు నాకు కాల్ చేసారు కలవమని తెలిపారని వారికి తెలియజేయగా వారు నా సెల్‌ఫోన్ ప్రక్కన పెట్టి నన్ను సీ.ఐ గారు ఉన్న గదిలోకి లోపలికి పంపించడంజరిగింది. నేను లోపలికి వెళ్లి సార్ నమస్కారం నాపేరు మునిగెల నాగేశ్వరరావు మీరు నన్ను కలవమని నాకుకాల్ చేసారు అందుకు గాను నేను రావటం జరిగిందని తెలియజేసినాను. నేను సీ.ఐ గారు ఉన్న గదిలోకి వెళ్లిన తరువాత ఇసుక లారీల వేగం నియంత్రణ గురించి అదుపులో ఉంచు

పేజీ...2

- పోలీస్ స్టేషన్లోనే ఇసుక బినామీ దౌర్జన్యం
- ఇసుక లారీల ఆగడాలు ప్రశ్నించినందుకు దాడి
- పోలీసుల ముందే రక్తం వచ్చేలా కొట్టాడు
- వివాదాల్లో మణుగూరు పోలీస్ స్టేషన్
- డీఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితుడు
- పోలీస్ శాఖ కి మచ్చ తెచ్చిన దాడి ఘటన
- ఇదేం దుర్మార్గమంటూ నిరసనలు



**డిడి 9 వార్త, మణుగూరు :** మణుగూరు పోలీస్ స్టేషన్లో సిఐ ఎదురుగానే ఇసుక బినామీ ఓ వ్యక్తిపై దాడి చేసి పిడుగులతో రక్తం వచ్చేలా కొట్టడం సంచలనంగా మారింది దీనికి సంబంధించి బాధితుడు డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కమలాపురం కు చెందిన మునిగల నాగేశ్వరరావు బుధవారం వ్యవసాయ పలు నిమిత్తం పెడుతూ గ్రామ శివారుకు చేరుకోగానే వేగంగా వస్తున్న ఒక ఇసుక లారీ అతని పైకి దూసుకు రావడంతో భయంతో పక్కకు తప్పుకున్నాడు. ఇసుక లారీ దూకుడు ఇసుక రీచ్ కు బినామీగా ఉన్న గంట రమేష్‌కు చెప్పేందుకు అతనికి కాల్ చేశాడు. అతను ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో వేగంగా ప్రయాణం చేస్తున్న లారీ వాళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడ నుండి వెళ్లిపోయాడు ఆ తర్వాత ఇసుక బినామీ గంటా నుండి ఆదినారాయణ కు ఫోన్ వచ్చింది దీంతో బాధితుడు జరిగిన విషయాన్ని వివరిస్తూ ఇసుక ర్యాంపు నడిపే విధానం ఇదేనా.. లారీలు వేగాన్ని నియంత్రించలేరా.. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతూ మనుషుల ప్రవర్తిస్తారా అంటూ గట్టిగా ప్రశ్నించడంతో రెచ్చిపోయిన ఇసుక బినామీ కోపంతో ఊగిపోతూ బాధితుని ఇష్టారాజ్యంగా పరుష పదజాలంతో తిడుతూ నేనేంటో చూపిస్తానంటూ సవాల్ చేశాడు.

తర్వాత బాధితుడు పొలం కు వెళ్లి పనులు చేస్తుండగా మణుగూరు సిఐ నుంచి ఫోన్ కాల్ రావడం ఆయన స్టేషన్కు రావలసిందిగా చెప్పడంతో స్టేషన్ కి వెళ్ళాడు. స్టేషన్ దగ్గర ఉన్న కానిస్టేబుల్ బాధితున్ని సీఐ దగ్గరకు తీసుకెళ్లారు అప్పటికే అక్కడ ఉన్న ఇసుక బినామీ సీఐతో కలిసి గ్రీన్ టీ తాగుతూ అతనికి కనిపించారు మునిగిల నాగేశ్వరావు వచ్చిన విషయాన్ని గమనించిన సీఐ గంటా రమేష్ నువ్వు తనను తిట్టావ్ అంటూ ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేయమంటావా అని అడుగుతారు. దీనికి బాధితుడు స్పందిస్తూ జరిగిన విషయాన్ని సిఐ కి వివరిస్తుండగానే ఇసుక బినామీ ఆయన్ని ఇష్టారాజ్యంగా తినడం ప్రారంభించారు సిఐ సమక్షంలో బినామీ తిడుతున్నప్పటికీ మౌనంగానే ఉన్న బాధితుడి నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో కోపంతో ఊగిపోతూ గంటా రమేష్ బాబు ఒక్కసారిగా కుర్చీలోంచి లేచి వచ్చి సిఐ సాక్షిగానే మునిగల నాగేశ్వరరావు పై దాడి చేసి రక్తం వచ్చేలా కొట్టాడు. బాధితుడికి రక్తస్రావం వస్తుండడంతో ఆ గదిలోనే ఉన్న ఎస్సై ఇద్దరు కానిస్టేబుల్ అతన్నికుర్చీలో కూర్చోబెట్టి

నీళ్లు అందించారు. కారుతున్న రక్తాన్ని నీళ్లతో తుడిచి తిరిగి సిఐ దగ్గరకు తీసుకువెళ్లారు. ఈ విషయాన్ని బయటకు చెబితే ఇసుక ఇసుక రీచ్ కు సంబంధించిన గిరిజనులను తిట్టినట్లుగా కేసు పెడతానంటూ బినామీ బెదిరించాడు తన ఆవేదనను సిఐకు వివరించినా ఫలితం లేకపోవడంతో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు పైగా పోలీసులే ఇద్దరినీ కాంప్రమైజ్ చేశారు సీఐ పిలిచారని గౌరవంతో స్టేషన్కు వెళ్తే జరిగిన విషయాన్ని ఆయన వివరించినప్పటికీ సిఐ సమక్షంలోనే తనపై దాడి జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితుడు తనకు న్యాయం చేయాల్సిందిగా డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. మరి ఈ విషయంలో పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ఏ రకంగా స్పందిస్తారో వేచి చూద్దాం

# కోర్టు స్టే పై సంబరాలా

- బిజెపి బి ఆర్ ఎస్ లు బీసీ ద్రోహులు
- బీసీ రిజర్వేషన్లపై అక్కసు
- ఓర్చుకోలేని తనంతో పిచ్చోళ్ళలా చేస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని



**డిడి 9 వార్త మంగపేట :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న సంచలనమైన అడుగు ప్రతిపక్షాలకు మింగుడు పడక పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నారని మంగపేట మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న బీసీ రిజర్వేషన్ల ప్రయత్నాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక అడ్డుకుంటున్నాయని విమర్శించారు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ కు సంబంధించి కోర్టు ఇచ్చిన స్టే పట్ల టిఆర్ఎస్ బిజెపి నాయకులు ప్రవర్తిస్తున్న తీరు ఆ రెండు పార్టీలకు బీసీల పట్ల ఉన్న వ్యతిరేకతను ప్రస్ఫుటం చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో కు ల గణన చేసి జనాభా ధా మాషా ప్రకారం విద్యా ఉద్యోగ స్థానిక ఎన్నికల్లో వాటాలు Bakchodi దిశగా చర్యలు తీసుకున్నారు. దీనికి సంబంధించి కోర్టుకు వెళ్లిన నేపథ్యంలో హైకోర్టు దీనికి సంబంధించి రెండు వారాల గడువుతో స్టే విధిస్తే దానికి బిజెపి బి ఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకోవడం బీసీల పట్ల వారికి ఉన్న సవతి తల్లి ప్రేమను బహిర్గతం చేసిందని విమర్శించారు. బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రతిపక్షాలు తమ అక్కసును వెళ్లగక్కుతున్నాయని యద్దేవా చేశారు. రాజకీయంగానే కాకుండా అన్ని రంగాల్లో సైతం బీసీలు న్యాయబద్ధమైన వాటాను పొందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని తప్పు పట్టేలా ప్రతిపక్షాల వ్యవహరించడం బీసీలంతా గమనించాలని ఆయన కోరారు. బీసీల విషయంలో ఒక సంచలనాత్మకమైన అడుగులు వేస్తూ పోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్న ప్రతిపక్ష నేతలకు బుద్ధి చెప్పే బాధ్యత బీసీల అందరి పైన ఉందని అన్నారు. బీసీలకు బీసీలకు న్యాయబద్ధమైన వాటాను కల్పించాలని గవర్నర్ ను కోరిన సందర్భంలో ఎందుకు ఆమోదం తెలపలేదో చెప్పాలన్నారు బీసీగా చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ సైతం బీసీల విషయంలో వారికి అన్యాయం చేసి వైపే ఉన్నారని విమర్శించారు. 42% వాటా విషయంలో బిఆర్ఎస్ బిజెపిలో వాడుతున్న నాటకాలు డ్రామాలు కట్టి పెట్టాలంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి తో పాటు మండల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.